క్లుప్తంగా

వాహనాల పత్రాలన్నీ ఉండాలి

కామేపల్లి: వాహనదారులు సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని కామేపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్ అన్నారు. తాళ్లగూడెంలో ఆదివారం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట తెచ్చుకోవాలన్నారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను చెల్లించాలని వాహనదారులకు సూచించారు. ఆటోలో ప్రయాణికులను పరిమితి లోపే ఎక్కించుకోవాలని, నిర్ణీత వేగంలో నడపాలని, ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.

ఏలూరిని కలిసిన దళితరత్న అవార్డు గ్రహీత


పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీనివాస్

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఏలూరి శ్రీనివాస రావును దళిత రత్న కీర్తి పురస్కార్ నేషనల్ అవార్డు గ్రహీత, తెలంగాణ మాదిగ హక్కుల దండోర రాష్ట్ర అధికార ప్రతినిధి కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థికసాయం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని మేదర బజార్‌కు చెందిన కళాకారుడు రచ్చా రామారావు సతీమణి రాజ్యలక్ష్మీ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందగా ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నాగబత్తిని రవి ఆమె అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు, కళా సంస్థలు డాక్టర్ నాగబత్తి రవిని అభినందించారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: మార్చి 10న ఖమ్మంలో జరగనున్న బహుజన రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పొడకంటి రాంబాబు కోరారు. ఆదివారం నగరంలో దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగనబోయిన లక్ష్మణ్, వెంకయ్య, కృష్ణ, దానియేలు దినేష్, వెంకటేశ్వర్లు మస్తాన్ పాల్గొన్నారు.

కుర్చీలు అందజేత

ఖమ్మం సహకారనగర్: పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డుకు (డీసీఈబీ)కి 20 కుర్చీలను ఆదివారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ నారాయణ, సభ్యులు మహంకాళీ స్వరాజ్యలక్ష్మీ, పరిశ లక్ష్మీ రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి


పాలకవర్గానికి సన్మానం..

నేలకొండపల్లి: సేవే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక వాసవి భవన్ నూతన పాలకవర్గం ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షుడిగా పసుమర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా మాటూరి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శిగా యేండూరి బ్రహ్మం, కోశాధికారిగా యర్రా నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు గా ఈగ శ్రీనివాస్, తెల్లాకుల అశోక్, దోసపాటి అచ్యుత్‌రామయ్య, యుగంధర్, పారేపల్లి గోపాలకృష్ణ, చీకటిమళ్ల నరేష్, ప్రధాన సలహాదారులుగా అర్వపల్లి కృష్ణమూర్తి, దోసపాటి చంద్రశేఖర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాసవి భవన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు వంగవీటి నాగేశ్వరరావు, గెల్లా జగన్‌మోహన్‌రావు, రమేష్, రాయపూడి శ్రీనివాస్, గెల్లా వెంకటరమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఊరుపేరు భైరవకోన
వినోద	సుందరం మాస్టర్
సాయిరాం	సిద్ధార్థ రాయ్
ఆదిత్య	భ్రమయుగం
శ్రీనివాస	ఈగల్
సుందర్	హను–మాన్

- ఖమ్మం గాంధీచౌక్

నీటి కోసం పాట్లు..

- ఎద్దడిని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు
- పాలేరులో అడుగంటుతున్న నీరు
- కేఎంసీలో చేతి పంపులపై దృష్టిసారిస్తున్న అధికారులు
- మోటార్లకు మరమ్మతులు


చేతి పంపును పరిశీలిస్తున్న అధికారులు


నగరంలో బోరు మోటార్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఖమ్మంమయూరిసెంటర్: ఓ పక్క ఎండల తీవ్రత పెరుగుతుండడం.. మరో పక్క భూగర్భ జలాలు అడుగంటుతుండడంతో ఈ వేసవిల నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రమాదం ఉంది. దీంతో అధికారులు వేసవిలో ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు చేస్తున్నారు. ప్రధానంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూసేలా చర్యలు చేపడుతున్నారు. నీటి ఎద్దడి ఎదురైతే ప్రజలకు నీటిని ఎక్కడ నుంచి సరఫరా చేయాలి, ఉన్న వనరులను ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశాలపై సమీక్షలు నిర్వహించారు. రోజుకు కేఎంసీలో 60 ఎంఎల్‌డీ వరకు మంచి నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వేసవిలో అదే స్థాయిలో నీటిని అందించేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు.

పాలేరులో అడుగంటుతున్న నీరు..

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని 276 గ్రామాలకు, ఇతర జిల్లాలకు పాలేరు నుండి ప్రజల తాగునీటి అవసరాల కోసం నీటిని తరలిస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో నీటి ఎద్దడి ఎదురవుతుంది. కేఎంసీకి పాలేరు, మున్నేరు నుంచి నీటిని సరఫరా చేస్తుండగా.. మున్నేరు నుండి ఎనిమిది నెలలు మాత్రమే నీరు లభించే పరిస్థితి ఉంది. వర్షాభావంతో ఈ ఏడాది మున్నేరులో నీరు లేకపోవడంతో మొత్తం సరఫరా చేస్తున్న నీరంతా పాలేరు నుండే తరలిస్తున్నారు. పాలేరు గ్రిడ్ నుంచి 35 ఎంఎల్‌డీ, దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ నుండి 40 ఎంఎల్‌డీ నీటిని నేరుగా కేఎంసీలోని ఓవర్‌హెడ్ ట్యాంకులకు తరలిస్తున్నారు. ఇక మున్నేరులో నీరు లేకపోవడంతో పాలేరు నుండి 15 రోజులకు ఒకసారి 500 క్యూసెక్కుల నీటిని మున్నేరుకు తరలిస్తున్నారు. ఈ నీటిని 15 నుండి 18 రోజుల పాటు కేఎంసీలో మంచి నీటి అవసరాల కోసం దానవాయిగూడెం ఫిల్టర్‌బెడ్ నుంచి సరఫరా చేస్తున్నారు. పాలేరులో ప్రస్తుతం నీరు 13 అడుగులకు పడిపోవడంతో మరో 20 నుండి 25 రోజులు మాత్రమే నీటిని సరఫరా చేసేందుకు వీలుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షాలు లేకున్నా.. సాగర్ నుండి నీటి విడుదల కాకున్నా మంచి నీటి కష్టాలు తప్పవని తెలుస్తోంది.

చేతి పంపులకు మరమ్మతులు..

పాలేరులో నీరు అడుగంటుతుండడంతో నగర ప్రజలకు నీటి కష్టాలు ఎదురవ్వకుండా అధికారులు చర్యలు చేపట్టారు. నగరంలో చేతి పంపులు ఎక్కడెక్కడ ఉన్నాయి..? బోరు మోటర్లు ఎక్కడ ఉన్నాయి అనే వాటిని పరిశీలించారు. మరమ్మతులకు గురైన పంపులను, మోటార్లను బాగు చేయించే పనిలో నిమగ్నమయ్యారు. కేఎంసీలో 500లకు పైగా చేతి పంపులు ఉండగా 83 పంపులు మరమ్మతులకు గురైనట్లు అధికారులు గుర్తించారు. వాటిని రిపేరు చేయించి అన్నింటిని అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టారు. ఇక 59 బోరు మోటార్లు ఉండగా.. వాటిలో మూడు పని చేయకపోవడంతో వాటిని మరమ్మతులు చేయిస్తున్నారు. పాలేరు నుండి నీటి సరఫరా నిలిచిపోతే నగరంలోని బోరు మోటార్ల ద్వారా నీటిని తోడి ట్యాంకర్ల ద్వారా డివిజన్లకు నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత..

కేఎంసీలో ప్రజలకు సంబంధించి ప్రధానమైన విభాగం పబ్లిక్ హెల్త్ లోని నీటిసరఫరా విభాగం. ఈ విభాగంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. ప్రస్తుతం ఉన్న నల్లా కనెక్షన్లు, నగర జనాభా ప్రకారం 330 మంది వర్కర్లు అవసరం ఉండగా.. కేవలం 130 మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. నగరంలో ప్రస్తుతం లీకేజీల సమస్య అధికంగా ఉంది. వీటిని మరమ్మతులు చేసేందుకు సిబ్బంది నిరంతరం శ్రమించాల్సిన పరిస్థితి నెలకొంది. లీకేజీలతో రోజుకు 20 ఎంఎల్‌డీల నీరు వృథాగా పోతుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. సరిపడా సిబ్బంది ఉంటే ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుంటుంది.

> **నీటి ఎద్దడి తలెత్తకుండా చూస్తున్నాం..**
>
> 
>
> వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాలతో ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేశాం. కేఎంసీలో అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగంలోకి తీసుకొస్తున్నాం. ప్రధానంగా చేతి పంపులు, బోరు మోటార్లను సిద్ధం చేస్తున్నాం. పాలేరు నుండి మంచి నీరు సరఫరా కాకుంటే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.
>
> – వి.రంజిత్, ఈఈ, పబ్లిక్ హెల్త్, కేఎంసీ

కూలీలతో ముచ్చటించిన మంత్రి తుమ్మల


మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

ఖమ్మంవన్‌టౌన్: రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఉదయం నగరంలోని టీడీపీ ఆఫీస్ సెంటర్‌లో అల్పాహారం కోసం ఆగారు. ఈ క్రమంలో అక్కడే పనిచేస్తున్న భవన నిర్మాణ కూలీలతో కాసేపు మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. మంత్రి వెంట నాయకులు సాధు రమేష్‌రెడ్డి, తుపాకుల ఎలగొండలస్వామి, బండి జగదీష్, కేతినేని హరీష్, ఆళ్ల అంజిరెడ్డి, కూచిపూడి జై, బెల్లంకొండ వాసు, పృథ్వీ నాయకులు తదితరులున్నారు.

రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకం

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకమని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఫోరం చైర్మన్, బీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు అన్నారు. భక్త కవి గురు రవిదాస్ జయంతి పురస్కరించుకొని ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో రవిదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.రాజసార్, సిద్దేశ్వర్, సతీష్, అశోక్, ధనుంజయ్, విజయ్‌కుమార్, ప్రభాకర్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మస్థాపన కోసమే త్రిశూల్ దీక్ష


త్రిశూల్ దీక్షను ప్రారంభిస్తున్న వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ధర్మ స్థాపన కోసమే అందరూ త్రిశూల్ దీక్షను తీసుకుంటున్నారని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ప్రతినిధులు, కార్యక్రమ నిర్వాహకులు బొడ్డు కృష్ణ, బోనాల రామకృష్ణలు అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని సీక్వెల్ ఫంక్షన్‌హాల్‌లో ప్రత్యేకంగా మహిళల త్రిశూల్ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. అయోధ్య రాముని ప్రతిష్ట తరువాత త్రిశూల్ మన చేతికి వచ్చిందని, త్రిశూల్ దీక్ష తీసుకొని ప్రతీ ఒక్కరు ధర్మాన్ని రక్షించాలని కోరారు. సర్వ శక్తివంతమైన పరమేశ్వరున్ని, శ్రీ రాముడు, కృష్ణుడు, వీర హనుమాన్ స్మరిస్తూ పవిత్ర హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, భూమాతను గోమాతను రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు నేరెళ్ల శ్రీనివాస్, బాలాజీ, నాగమణి, హైమావతి, భవ్య, స్వప్న, ఉమ, పద్మావతి పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

తిరుమలాయపాలెం: ఆలిండియా యూనిటీ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం తిరుమలాయపాలెంలో కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రేపు నిర్వహించే మోటార్ సైకిల్ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెంపుల వెంకన్న, తిమ్మిడి హనుమంతరావు, పులిగుజ్జు వెంకటస్వామి, కత్తుల మల్లయ్య, భిక్షం, చిరంజీవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ..

ఖమ్మంరూరల్: మార్చి 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో జరిగే సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మండలంలోని ఎం.వెంకటాయపాలెంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పదేళ్ల ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడుతూ.. దేశంలో దాదాపు 80 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, అయితే కేంద్రంలో మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నీరుగార్చేందుకు గతంలో నల చట్టాలను తీసుకొచ్చిందన్నారు. పదేళ్ల మోదీ పాలన నమ్మక ద్రోహమేనని, ప్రతీ రంగాన్ని ప్రవేట్ చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో విక్రమ్, పుచ్చకాయల శ్రీనివాసరావు, మలీదు నాగేశ్వరరావు, ఎం వెంకన్న, మారుతి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సత్తా చాటాలి

నేలకొండపల్లి: పార్లమెంట్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ సత్తా చాటాలని జాతీయ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కృష్ణ అలివేరు పిలుపునిచ్చారు. శాసన సభ ఎన్నికల్లో కష్టపడ్డ నాయకులకు గాంధీ భవన్ లో ఘనంగా సన్మానించారు. ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని డిప్యూటీ సీఎంతో పాటు పాదయాత్ర చేయటంతో పాటు, అసెంబ్లీ ఎన్నికలలో తనదైన శైలిలో పని చేసినందుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రానున్న పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ కీలకంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బెల్టులు ప్రదానం

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని పీవీ. నర్సింహారావుపార్కులో ఆదివారం నిర్వహించిన కరాటే బెల్టు టెస్ట్‌లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందులో 30 మందికి ఎల్లో, ఐదుగురికి ఆరెంజ్, బ్లూబెల్ట్ 15మందికి, గ్రీన్ బెల్ట్ 5, బ్రౌన్ బెల్ట్ ఐదుగురికి అందజేశారు. ఈ బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ తెలంగాణ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, కరాటే మాస్టర్లు ఖాసీంషేక్, ఆరీఫ్ పాల్గొన్నారు.


బెల్టులు అందజేస్తున్న దృశ్యం

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు


ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న అధికారులు

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండ సెక్షన్ పరిధిలోని బూడిదంపాడు, పరికలబోడుతండా, బావోజీతండా, మల్లేపల్లి గ్రామాల్లో ఆరు సింగిల్‌ఫేస్ నతన 25 కేవీఏ సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు ఆపరేషన్స్ డీఈ నంబూరి రామారావు తెలిపారు. ఆదివారం ఆయా ప్రాంతాల్లో వాటిని అమర్చారన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. అధికారులు సంజీవకుమార్, సతీష్ పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

ఖమ్మంమయూరిసెంటర్: రవన్న మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పాల్వంచ ప్రాంత ఆదివాసీ బిడ్డ సోయం గంగులు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆదివారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. సీనియర్ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి, రాయల చంద్రశేఖర్, గుర్రం అచ్చయ్య, పుసులూరి నరేందర్‌లు పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో చరిత్ర పొరల్లో దాగిన ప్రజాపోరాట యోధుల జీవిత చారిత్రక సత్యాలను ప్రజల ముందు ఉంచే ఉద్దేశంతో అనేకమంది పోరాటయోధుల జీవిత చరిత్ర పుస్తకాల ఆవిష్కరిస్తుందన్నారు. అల్లూరి సీతారామరాజుకు ఉన్నంత చరిత్ర సోయం గంగులకు ఉందని అది మరుగున పడకూడదని ఈ పుస్తకాన్ని తీసుకొచ్చామని ట్రస్ట్ బాధ్యులు తెలియజేశారు. ఈ పుస్తకాన్ని రూపొందించేందుకు సమాచారాన్ని సేకరించిన ఆర్ శివలింగాన్ని, అద్భుతంగా నవలీకరించిన ముత్యంను ఈ సందర్భంగా అభినందించారు. గోకినపల్లి వెంకటేశ్వర్లు, ఆవుల వెంకటేశ్వర్లు, యాదయ్య, కృష్ణయ్య, చావా రమేష్, రాయల రవికుమార్, ఆర్ఆర్ ప్రసాద్, చావ రాము, నరసింహారావు, ఆళ్ల రామారావు, అశోక్, జి.రామయ్య పాల్గొన్నారు.

లీలా మోహన్ జీవితం ఆదర్శం


అన్నదానం చేస్తున్న దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్: లీలా మోహన్ జీవితం పలువురికి ఆదర్శమని ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ అన్నారు. నగరంలోని టేకులపల్లి బైపాస్ రోడ్డులో ఉన్న అన్నం సేవా ఫౌండేషన్ అనాథ శరణాలయంలో దివంగత లీలా మోహన్ వర్ధంతి కార్యక్రమం సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, అనాథలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కళాశాల లెక్చరర్ వడపు అరుణ కుమారి, అభిప్రయ్, గుద్దేటి రమేష్ బాబు, రామిశెట్టి విజేత, ముత్యాల కోటేశ్వరరావు, చక్రవర్తి, ఉత్కంఠం శ్రీను, పానకాలరావు, జీవన్ రెడ్డి, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి,పెరబోయిన తిరుపతిరావు, పులి శ్రీను, వెంకట కృష్ణ, మోత్కురి శ్రీను, మురళి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో లక్ష్యాలు సాధించాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గణేష్, యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాలను సాధిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ అన్నారు. ఆదివారం నగరంలోని శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ ప్రసన్నరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్ ఎంపికపై హర్షం

ఖమ్మం సహకారనగర్: మీడియా అకాడమీ చైర్మన్ పదవి కె.శ్రీనివాసరెడ్డికి లభించటం అరుదైన గౌరవం అని టీయూడబ్ల్యూజే(ఐజేయూ)రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాంనారాయణ అన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి నియామకంపై ప్రెస్‌క్లబ్‌లో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి ఎనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, నాయకులు ఎన్.వెంకట్రావు. ఖదీర్, నలజాల వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, కనకం సైదులు, వై.మాధవరావు, కళ్యాణ్, మధులత, ఏపీఆర్వో వల్లోజు శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: తెలంగాణ ప్రెస్ ఆకాడమీ చైర్మన్ గా కె.శ్రీనివాసరెడ్డి నియామకంపై పలువురు హర్షం ప్రకటించారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో జర్నలిస్టులు కోటయ్య, ఉపేందర్, వెంకటేశ్వర్లు, బి.గిరి, పీ.శ్రీనివాసరెడ్డి,శ్రావణ్‌కుమార్, రామదాసు తదితరులు ఉన్నారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



విద్యార్థులతో కలిసి నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యారంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం ఆధ్వర్యంలో నగరంలోని పీఆర్‌టీయూ భవనంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తానని కేవలం 8.1 శాతం నిధులు కేటాయించడం సరైనది కాదన్నారు. నాయకులు వేణు, కోలా లక్ష్మీనారాయణ, టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి మస్తాన్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు ఉమా శంకర్, నాయకులు నాగరాజు, సాగర్, రాకేష్ పాల్గొన్నారు.

వసతిగృహ ఆవరణలో నిరసన..

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ మెస్ చార్జీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. నగరంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల ప్రభుత్వ ఎస్సీ కాంప్లెక్స్ వసతిగృహంలో విద్యార్థులతో కలిసి పలు సమస్యలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని, మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణ్, సందీప్, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

ఖమ్మంరూరల్: ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జీవీ.నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం జలగంనగర్‌లో జరిగిన యూటీఎఫ్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బదిలీలు, ప్రమోషన్ల విషయంలో కూడా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. అదే విధంగా పీఆర్‌సీని కూడా తక్షణమే అమలు చేయాలని, విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి తమ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. యూటీఎఫ్ నాయకులు ఎస్‌కె.సైదా, ఎస్.శైలజ, కె.సువర్ణప్రసాద్, ఎం.నవీన్‌కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

రఘునాథపాలెం: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి షేక్ జానిమియా డిమాండ్ చేశారు. ఆదివారం గుగులోత్ సక్రాం అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శేషగిరి , మురళి, రామారావు, ప్రసాద్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మిల్లు తరలించాలని ఆందోళన

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ముస్తాఫనగర్‌లోని శ్రీరాంనగర్ ప్రాంత వాసులు స్థానికంగా ఉన్న రైస్ మిల్లు వద్ద ఆదివారం ఆందోళనకు దిగారు. మిల్లు నుంచి వెలువడుతున్న వ్యర్థాలు, కాలుష్యం, పొగ, డస్ట్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇళ్ల మధ్య ఉన్న మిల్లును తరలించాలని నిరసన వ్యక్తం చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అన్నదానం

ఖమ్మం అర్బన్: నగరంలోని పాండురంగాపురంలోని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో భోగ్ బండారో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 500కుటుంబాల బంజారాలు పాల్గొనగా ఆధ్యక్షుడు మూడ్‌బాల్ సింగ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. చక్రవర్తి నాయక్, మంగీలాల్, జాదవ్, జైపాల్, భాగ్యారావు పాల్గొన్నారు.

ఆటపాటలతో కూడిన విద్య అవసరం



హార్వెస్ట్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈఓ సోమశేఖర్ శర్మ, యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: ప్రస్తుత పరిస్థితులతో విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్య అవసరమని జిల్లా విద్యాశాఖాధికారి ఈ.సోమశేఖర శర్మ అన్నారు. ఆదివారం నగరంలోని హార్వెస్ట్ టెండర్ రూట్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను హార్వెస్ట్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యావిధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య వార్షికోత్సవం..


శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈఓ, డైరెక్టర్ శ్రీవిద్య

విద్యార్థులు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఈ.సోమశేఖర శర్మ అన్నారు. ఆదివారం నగరంలోని మమత రోడ్డులోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాల 15వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ మాదూర ప్రిన్సిపాల్స్ టీఎల్ఎన్ శర్మ, రాజ్‌కుమార్ జోషి, ఏడుకొండలు, మురళీమోహన్, నీరజ, శ్రీదేవి రవికుమార్, వైస్‌ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.